వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 61 | సోమవారం | 28 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



2లో

## కేసీఆరే దేశానికి శ్రీరామరక్ష ..

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం

వరంగల్ పశ్చిమలో విజయం సాధించేది మనమే

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



# 'హస్త'వాసి ఎవరో..?

## వరంగల్ తూర్పు టికెట్ రేసులో ఐదుగురు..

- కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం పోటాపోటీగా దరఖాస్తులు
- కొండా అడ్రస్ గల్లంతేనా?
- తెరపైకి సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ పేరు
- ఉక్కిరిబిక్కిరవుతున్న కొండా దంపతులు

తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంది. ఆశావహులు టికెట్ వేటలో బిజీ అయ్యారు. అయితే, ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరింది. కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం అధికార పార్టీ అభ్యర్థులను ఓడించే సామర్థ్యం ఉన్నవారి కోసం అన్వేషణ కొనసాగిస్తోంది. అందులో భాగంగానే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 65మంది దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ తూర్పు, పశ్చిమ, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్, మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల నుంచి తీవ్ర పోటీ నెలకొంది. వరంగల్ తూర్పు నుంచి కొండా సురేఖ, పరకాల నుంచి కొండా మురళీధర్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధిష్ఠానం వారిని గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంపెట్టడంతో ఈ ఎన్నికల తర్వాత వారి అడ్రస్ గల్లంతనే ప్రచారం సాగుతోంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..

## ఛీఛీ.. ఇవేం రోడ్లు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

బీజేపీ నాయకుడు మేకల శ్రవణ్ యాదవ్



8లో



8లో

## 'అత్త' మీద కోపంతో..

మానుకోట ఎస్పీగా చంద్రమోహన్

శరత్ చంద్ర బదిలీకి రాజకీయ ఒత్తిడే కారణం



8లో

## ఘనంగా పల్లకి సేవ

వేయి స్తంభాల గుడిలో అన్నపూజ

# 'హస్త'వాసి ఎవరో..!




**వరంగల్ తూర్పు టికెట్ రేసులో ఐదుగురు..**

**కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం పోటాపోటీగా దరఖాస్తులు**

**కొండా అడ్రస్ గల్లంతేనా?**

**తెరపైకి సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ పేరు**

**ఉక్కిరిబిక్కిరవుతున్న కొండా దంపతులు**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా బరిలో నిలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఊవ్విళ్లూరుతున్నారు. అయితే, ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా.. అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటి వరకు ఐదుగురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, కాంగ్రెస్ నుంచి రెండు స్థానాల నుంచి పోటీ చేయాలనుకుంటున్న కొండా దంపతులకు భంగపాటు తప్పేలా లేదు. ఇది గమనించిన కొండా తూర్పులో సురేఖతో నామినేషన్ వేయించారు. ఆయన పరకాల నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. తూర్పులో కొత్త వ్యక్తి అజ్మాతుల్లా హుస్సేనీ పేరు తెరపైకి రావడంతో ఆందోళన చెందిన కొండా మురళి పరకాల నుంచి పోటీకి రెడీ అయ్యారు. దీనికి తోడు కాంగ్రెస్ అధిష్టానం వీరిని పార్టీ కార్యక్రమాలకు దూరం పెడుతూ వస్తోంది. దీంతో అసలు ఒక్క టికెట్ అయినా దక్కుతుందో లేదోనన్న టెన్షన్ కొండా దంపతుల్లో నెలకొంది. పరకాల నుంచి టికెట్ ఆశలు కూడా గల్లంతు అయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే అక్కడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి పరకాల కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాలుపంచుకుంటున్నారు. పార్టీ కూడా ఈ సారి టికెట్ కేటాయించవచ్చన్న ప్రచారం జరుగుతోంది.

## తూర్పులో త్రిముఖ పోటీ..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఐదుగురు దరఖాస్తు చేయగా పోటీ మాత్రం త్రిముఖంగా ఉందని చెప్పవచ్చు. తూర్పు టికెట్ ను మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్ చార్జీ ఇన్చార్జీ సయ్యద్ అజ్మాతుల్లా హుస్సేనీ, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్, ఉద్యోగ సంఘ నాయకుడు కత్తి వెంకటస్వామి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొండ సురేఖ, ఎర్రబెల్లి స్వర్ణ, అజ్మాతుల్లా హుస్సేనీల మధ్యనే పోటీ అధికంగా ఉంది.

## కొండాకు మొండిచేయేనా..



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉత్తమ్ కుమర్ రెడ్డి, కె.జానారెడ్డిలకు సమానుడిగా పోల్చుకుంటున్న కొండా మురళీధర్ వారికి రెండు టికెట్లు కేటాయిస్తున్నట్లుగానే తన కుటుంబానికి కూడా రెండు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే పలు పార్టీలు మారిన కొండా దంపతులకు ఒక్క టికెట్ కూడా దక్కడం కష్టంగానే కనిపిస్తోంది. వరంగల్ తూర్పు నుంచి కొండా సురేఖ, పరకాల నుంచి కొండా మురళీధర్ దరఖాస్తు చేసినప్పటికీ వారి అభ్యర్థిత్వాన్ని అధిష్టానం పెద్దగా పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించడం లేదు. అదే విధంగా పీసీసీ సభ్యుడు నల్గొండ రమేష్ ఒక్కరే కొండా సురేఖకు పూర్తి మద్దతుగా నిలుస్తుండగా పరకాలలో కొండా దంపతులకు ఎదురుగాలి తప్పడం లేదు. పరకాల రూరల్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి మినహా మరెవ్వరూ కొండా మురళికి మద్దతివ్వడం లేదు. ఆరు మండలాల అధ్యక్షులు, ముగ్గురు కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులంతా ఇనుగాల వెంకట్రాంరెడ్డికే మద్దతుగా నిలుస్తున్నారు. మొదటి విడతలోనే ఇనుగాలకు టికెట్ ఇవ్వాలని లేకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామంటూ వారంతా ఇదివరకే అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు.

## పొలిటికల్ హీట్..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజురోజుకూ పొలిటికల్ హీటెక్కుతోంది. ఎన్నికల సమయం ముంచుకొస్తుడటంతో ఆశావహులు టికెట్ వేటలో బిజీ అయ్యారు. అయితే, ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాత్రం అధికార బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించే సామర్థ్యం ఉన్నవారి కోసం అన్వేషణ కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే టికెట్ ఆశించేవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీంతో నేతలంతా హైదరాబాద్ లోని గాంధీ భవన్ వద్ద గడుపుతున్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 65 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వరంగల్ తూర్పు, పశ్చిమ, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్, మహబూబాబాద్ , వర్ధన్నపేట నియోజకవర్గాల నుంచి తీవ్ర పోటీ ఉంది. అయితే బీఆర్ఎస్ అభ్యర్థులకు బలమైనా, ధీటైనా నాయకులను బరిలో దించేందుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది.



## ఎవరీ అజ్మతుల్లా..

వరంగల్ తూర్పు నుంచి ఐదుగురు దరఖాస్తు చేసుకోగా.. అందులో టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అరంగ్రేటంపై చర్చ నడుస్తోంది. అసలు ఎవరీ అజ్మాతుల్లా.. ఈయన నేపథ్యం ఏమిటి? స్థానికుడా? స్థానికేతరుడా? ఎవరి మద్దతుతో బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఈయన వెనుక ఉన్న బలమైన నేత ఎవరని ఆరా తీస్తున్నారు. అయితే, గతంలో అజ్మతుల్లా ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్గా పనిచేశారు. స్థానికేతరుడైనప్పటికీ తూర్పు నియోజకవర్గంలో 30 వేల పై చిలుకు ముస్లింల ఓటు బ్యాంకు ఉంది. ఆయనకు ఇక్కడ టికెట్ కేటాయించడంద్వారా ముస్లిం మైనారిటీ కోటలో ఒకరికి టికెట్ కేటాయించినట్లూ ఉంటుంది. ముస్లింల ఓట్లు అత్యధికంగా ఉండటంతో కాంగ్రెస్ గెలుపు నల్లేరుపై నడక అని ద్విముఖ వ్యూహంతో అధిష్టానం ముందుకు సాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# కేసీఆరే దేశానికి శ్రీరామరక్ష..

**కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం**

**వరంగల్ పశ్చిమలో విజయం సాధించేది మనమే**

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశానికి కేసీఆర్ శ్రీరామరక్ష..బీఆర్ ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం..బలగం అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమవేశాన్ని 3000 మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి హంటర్ రోడ్డు విష్ణు ప్రియ గార్డెన్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మర్రి యాదవ రెడ్డి వ్యవహరించగా విశిష్ట అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. గత నాలుగున్నరేళ్లుగా పనిచేసింది ఒక ఎత్తు. ఈ 100రోజులు పని చేసేది మరో ఎత్తు అన్నారు. బీఆర్ఎస్ లోని ప్రతీ కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి బాటలు వేయాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గులాబి జెండాను ఎగరేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, రైతు రుణ విముక్తి కమిషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి, కుడా ఛైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ ఛైర్మన్ అజీజ్ ఖాన్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అఘాయిత్యాలపై అవగాహన అవసరం

**షీ టీమ్ ఎస్సై విద్యాసాగర్**

**వాణి విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థులకు అవగాహన**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నేరాలు, అఘాయిత్యాలను అదుపు చేయడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని వరంగల్ షీ టీమ్ ఎస్సై కంచి విద్యాసాగర్ అన్నారు. ఎస్ ఆర్ ఆర్ తోటలోని వాణి విద్యానికేతన్ హై స్కూల్ లో సుమారు 200 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, విద్యార్థులపై రోజు రోజుకూ పెరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. అన్నోన్ నెంబర్స్ నుంచి మహిళలకు ఇబ్బందులు ఎదురైనా, అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి ఫిర్యాదు చేసినా వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులుతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల సుధాకర్, ప్రిన్సిపాల్ సామల స్వరూప, డైరెక్టర్ మురళీ కృష్ణ, స్కూల్ టీచర్స్ రాజేష్, ప్రాణహిత, అలెగ్జాండర్, చిట్టి బాబు, రామోజీ, శ్రీనివాస్, సాగర్, షీ టీమ్ నుంచి ఎస్సై విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బిచ్య నాయక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అందమైన నగరంలో అంధకారం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని 32వవార్డులో వీధిలైట్లు లేకపోవడంతో చాలామంది ఆ వార్డు ప్రజలు, రాత్రి వేళలో బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎందుకంటే జిల్లా కేంద్రంలో వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంది. దీంతో బయటికి వచ్చేందుకు, ప్రజలు భయపడుతున్నారు. దీనికి తోడు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ, కార్యాలయానికి దగ్గరలో ఉన్న ఈ వార్డులోనే, వీధిలైట్లు లేకుంటే పరిస్థితి ఏంటీ అని ప్రశ్నిస్తున్నారు. వీధిలైట్లు లేకపోవడంతో కాలినడకన వెళ్లే ప్రజలకు రోడ్డు వెంట ఉన్న గోతులతో, వర్షం వచ్చినప్పుడు బురదతో, రాత్రి పూట తిరిగే పాములు , తేళ్లు వంటి విష పురుగులతో ప్రమాదం పొంచిఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు వీధిలైట్లు బిగించి, రోడ్లకు మర్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## పరిశీలనలో ఇద్దరే..



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ నేత మాలోతు నెహ్రూ నాయక్ తెలిపారు. కురవి మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 30ఏళ్లుగా డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి జరగకుండా ప్రజలను పట్టిపీడిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఓటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఇక్కడి ఆశవహులు దరఖాస్తు చేసినప్పటికీ తనతో పాటు రామచంద్రనాయక్ పేరు మాత్రమే పరిశీలన ఉన్నట్లు ఆయన వెల్లడించారు. తమ ఇద్దరిలో టికెట్టు ఎవరికి దక్కిన పరస్పర సహకారంతో అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తలు కన్ఫ్యూజ్ కావద్దని, కలిసి పని చేద్దామని, కాంగ్రెస్ని గెలిపించుకుందామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు డోర్నకల్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఎడ్ల వెంకన్న, శ్యామల శ్రీను, జైల్ సింగ్, నర్సింహా, అఖిల్, ప్రసాద్ గౌడ్, ప్రసాద్ తదితరులున్నారు.

## మల్లికాంబ మనో వికాస కేంద్రం భవన పునర్నిర్మాణ పనుల ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రాల్లోని భవన పునర్నిర్మాణ పనులకు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో అందరూ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న పిల్లల కోసం మానవీయ కోణంలో ఆలోచించి 2001లో మల్లికాంబ మనో వికాస కేంద్రాన్ని రామలీల ప్రారంభించారని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులకు వాళ్ల మానసిక స్థితి బాగా లేకున్నా కొంతమందిని టీచర్లను, వారి బాగోగులు చూసుకునేందుకు నియమించి మల్లికాంబ మనో వికాస కేంద్రాన్ని నడుపుతున్న ప్రొఫెసర్ శోభ, పద్మ, లలిత ఇతర డైరెక్టర్లను అభినందించారు. ఇది ఏర్పాటు చేసినప్పటి నుంచి 22ఏళ్ల తర్వాత పునర్నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అందుకోసం నా వంతు బాధ్యతగా రూ.1,0 1,116 లు ఇస్తున్నానని తెలిపారు. స్పెషల్ గ్రాండ్ కింద మన బడి మన బాధ్యత అనే ప్రభుత్వ పథకం కింద రూ.50 లక్షల నిధులు కావాలని అడగడం జరిగింది. కానీ, అది సాధ్యం కాలేదని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు, దాతలు కూడా ముందుకు వచ్చి పునర్నిర్మాణ పనుల కోసం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మనో వికాస కేంద్రం అభివృద్ధి బాటలో పయనించేలా అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సాధ్యం

### మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహబూబాబాద్ జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయడంతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేస్తామని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ దళిత, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. శనివారం చేవెళ్ల లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 12 హామీలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు ఏదళ్ల యాదవ్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శివ



కుమార్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ శ్రీను నాయక్, నెల్లికుదురు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, మండల నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్, వెంశెట్టి వీరేందర్, ఎండీ సలీం, విజయ, అరుణ్ నాయక్, రాందాస్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి, రాం కుమార్, భరత్, రాకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మెగా రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రేపు మంగళవారం "నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో రక్తం దొరకకుండా ఎవరు చనిపోవద్దనే ముఖ్య ఉద్దేశంతో రేపు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు " రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు, 50 కిలోల కంటే ఎక్కువ బరువు కలిగి, ఆరోగ్యంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చని కోరారు. రక్తదానం చేసిన వారు కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. తలసేమియా చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరకక పోతే వారు చనిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు ) 94901 15105, కొత్తకొండ అరుణ్ కుమార్ 96661 09108, బొట్టు కమలాకర్ 9951751796 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి, పేరు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లూయిబ్రెయిల్ వికలాంగుల కాలనీలో వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు చలగొల వెంకన్న ఘనంగా జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జాతీయ నాయకుడు, ములుగు జిల్లా ఇంచార్జి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాడంతోనే వికలాంగుల పెన్షన్ రూ.200 నుంచి 500, రూ.1500 నుంచి రూ. 3016, నుంచి రూ. 4,016 పెంచారని గుర్తు చేశారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు, లాగానే వికలాంగులకు వికలాంగుల బంధు ఇవ్వాలని కోరారు. అలాగే ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేసే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పోలేపాక ప్రవీణ్, జిల్లా నాయకులు బుడిగే శ్రీరాములు, జెర్రిపోతుల నారాయణ, నక్క వెంకన్న, మునిగే కల్పన, శ్రీను, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డిపుటేషన్లపై డీఈఓకు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని విద్యాశాఖలో జరిగిన డిప్యూటేషన్లపై విచారణ జరిపించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. మండల కమిటీ ఆధ్వర్యంలో డీఈఓకు ఫిర్యాదు చేసినట్లు టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీఎస్ కన్నెగుండ్ల పాఠశాలకు కేటాయించిన ఉపాధ్యాయుడిని డీఈవో ఉత్తర్వుల భిన్నంగా జడ్పీహెచ్ఎస్ గార్ల మండలం వెంకటాపురం కేటాయించారని, అంతే కాకుండా టీచర్‌కు పాఠశాలల్లో బయోమెట్రిక్ నెంబర్ కూడా కేటాయించారని వివరించారు. జిల్లా విద్యాశాధికారులను తప్పుదోవ పట్టించి తన ఇష్టారాజ్యంగా పనిచేస్తున్న ఎంఈఓపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మార్సీ నిధుల్లో గోల్ మాల్

### మండల విద్యాధికారిపై విచారణ చేపట్టాలి
### ఉన్నత స్థాయి విచారణకు యూటీఎఫ్ డిమాండ్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండల విద్యాధికారిగా పని చేస్తున్న పూల్ చంద్ మండల విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, ఒక సంఘానికి కొమ్ముకాస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని టీఎస్ యూటీఎఫ్ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోవర్ధన్, ప్రభాకర్ లు ఆరోపించారు. వారు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండల విద్యాశాఖాధికారి పూల్ చంద్ కొన్నెళ్లుగా ఎమ్మార్సీ నిధులను దుర్వినియోగం చేశారని, భవనంలో కనీస సదుపాయాలు లేవని ఆరోపిస్తూ నిధుల వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలన్నారు. కోఆర్డినేషన్ మీటింగ్ ను తూతూ మంత్రంగా జరిపి టీఎస్ యూటీఎఫ్ సంఘ నాయకులను అవహేళన పరిచి అక్రమ డిప్యూటేషన్లకు తెర లేపారని, ఓరల్ డిప్యూటేషన్లతో పేరుతో విద్యావ్యవస్థను తప్పు పట్టిస్తున్నారని, కొందరు ఉపాధ్యాయులు మెడికల్ తదితర సెలవులు వాడుకున్నప్పటికి అవి వారి సేవా గ్రంథాల్లో నమోదు కావటం లేదని, కొందరు అర్హత లేని ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను ఇష్టారాజ్యంగా మంజూరు చేశారని ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లకుండా, బయోమెట్రిక్ వేయకుండగానే ఫోర్జరి సంతకాలతో జీతం పొందుతున్నారని. ఇవన్ని తెలిసినా కూడా ఎంఈవో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మరిపెడల మండల ఎంఆర్ సీ నిధుల వినియోగం, అక్రమ ఓరల్ డిప్యూటేషన్లు, ఇష్టారాజ్యంగా ఇచ్చిన పలు ప్రొసీడింగ్ లపై ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తే మరిన్ని నిజాలు వెలుగు చూస్తాయన్నారు. ఇప్పటికైనా ఎంఈఓ సరియైన పద్దతి అలవరచుకోవాలని, లేకుంటే జరగబోయే పరిణామాలకు ఎంఈఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

# అక్రమ డిప్యూటేషన్‌పై విచారణ జరపాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండల పరిధిలో 13ప్రభుత్వ బడులు మూతపడ్డాయని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో జరిగిన అక్రమ డిప్యూటేషన్లను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంఈఓ పూల్ చందుకు వినతి పత్రం అందించుటకు రాగా ఎమ్మార్సీ మూసి ఉందని, ఇందుకు ఆఫీస్ తలుపులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా ఉపాధ్యాయులు కేటాయించిన బడులకు వెళ్లకపోవడం మూలంగా ప్రభుత్వ స్కూలు మూతపడవలసిన దుస్థితి ఏర్పడిందని, అక్కడి విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేండ్లుగా బాడిబాట నిర్వహించిన అంగన్వాడీలో చదివిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించలేని టీచర్లు సర్దుబాట పేర రోడ్ సైడ్ పాఠశాలల దారి పట్టారని, ఈ కారణంతో పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఉద్యోగాలు ఉండి బడికి వెళ్లి చదువు చెప్పడానికి ఇబ్బంది పడుతున్న టీచర్లపై తక్షణమే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు చేసి ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా డిప్యూటేషన్లు ఇచ్చిన ఎంఈఓను సస్పెండ్ చేయాలన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను వేరే మండలాలకు పంపించి వేరే మండలాల ఉపాధ్యాయులను ఇక్కడికి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి, మండల నాయకులు రంగు అజయ్ కుమార్, మునగాల దేవందర్, వినయ్, సంజయ్ పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ దేశంలోని ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రూ. పది లక్షల సహాయంతో ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. అదే విధంగా కేసీఆర్ అడుగుజాడల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతిలు నడుస్తూ నియోజకవర్గాన్నిఅభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతున్నారని అన్నారు. దళితులు ప్రజలందరూ కూడా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలను ఓటు అడుగే హక్కు లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఎలీషా, బీఆర్ఎస్ యూత్ సోషల్ మీడియా మండల నాయకులు పెంబర్తి వినయ్, పి. శివ, అఖిల్, నవీన్, రాజేష్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు సోమవారం పశ్చిమ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం హంటర్ రోడ్ లోని విష్ణు ప్రియ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి 47వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి దాదాపు డివిజన్ నుంచి 150 పైచిలుకు కార్యకర్తలు, నాయకులు తరలివెళ్ళారు. 47వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు ఆధ్వర్యంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు నార్లగిరి రమేష్, గబ్బెట శీను, సిరిల్ లారెన్స్, నయీమ్ జుబేర్, మైలారం శంకర్, జెర్రిపోతుల వెంకటేశ్వర్లు, బొట్టు రాజు , వేణు, అఫ్జల్, సాజీద్, రోబోట్, రాజేందర్ ప్రసాద్, భద్రయ్య, కార్తీక్, శ్రీకాంత్, దార్ల రాజకుమార్, బర్ల బాబు, కొండ్ర శంకర్, ఇమ్మడి రవి, మతిన్, బుష్పాక శీను, పూర్ణిమ, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమమే ధ్యేయం

## ఎంపీపీ అరుణ రాంబాబు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** దళితుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గుగులోతు అరుణ రాంబాబు, ఎంపీడీవో కేలోతు ధన్సింగ్ తో కలిసి మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన ఏర్పుల మల్లయ్యకు ఎస్సీ కార్పొరేషన్ (2018-19) నుంచి మంజూరైన రూ.35000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హరి, బాలకిషన్ సూపర్ డెండెంట్ శెశశైనం, పంచాయతీ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీఐ పద్ధతులపై రైతులకు అవగాహన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని కాట్రపల్లి, రాజుపల్లి గ్రామాలలోని బీసీఐ రైతులతో సోమవారం ప్రజ్వల్ ఎఫ్ పీసీఎల్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ ప్రతినిధి ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ ప్రియాంక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు అవలంబిస్తున్న బీసీఐ పద్ధతులపై స్వీయ విశ్లేషణ ద్వారా సేంద్రీయ వ్యవసాయం మీద రైతులకు ఉన్న అవగాహనను పరీక్షించడం జరిగింది. ఉత్తమ పత్తిని పండించే విధానాలు, రైతులు అవలంబిస్తున్న తీరును పరిశీలించి రాబోయే రోజుల్లో ఉత్తమ పత్తికి ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంటుందని ప్రాజెక్ట్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల లావణ్య రాజు, బీసీఐ రైతులు చింతనిప్పుల రమేష్, గొలుసుల భిక్షపతి, దేవేందర్, ఐలయ్య, బుచ్చయ్య, చింతం రాజన్,న సంస్థ ప్రతినిధులు షేక్.గౌస్, దొడ్డిపాక రవిచందర్, పోతు సునీల్, తరాల తిరుపతి పాల్గొన్నారు.

# బీసీ సింహగర్జన విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 10న బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడే బైరి రవికృష్ణ హాజరయ్యారు. అదే విధంగా పరకాల మాజీ ఎమ్మెల్యే మోలుగూరి భిక్షపతి పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన 115 బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులలో 22మందిని మాత్రమే బీసీలను ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రకటించే ఎమ్మెల్యే అభ్యర్థులలో 56 శాతం సీట్లు బీసీలకు కేటాయించడంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిని బీసీలకే ప్రకటించాలని కోరారు. బీసీలకు కావలసినది గొర్రెలు, బర్రెలు, చేపలు కాదని రాజ్యాధికారం కావాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 10న నిర్వహించే బీసీ సింహం గర్జనను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అభ్యర్థిని ప్రకటించిన పార్టీలకు పూర్తి మద్దతు ఉంటుందని గుర్తు చేశారు. చిర్ర రాజు,శోభ, బైరి రవి కృష్ణ, రాజమౌళి, కుమార్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థికాభివృద్ధికే దళిత బంధు



**వరంగల్ వాయిస్, మరిపెడ:** తెలంగాణ రాష్ట్రంలోని దళితుల ఆర్థిక అభివృద్ధికే "దళిత బంధు" పథకం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. దళితబంధు రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో భాగంగా మరిపెడ మండలంలోని తానంచెర్ల, గిరిపురం గ్రామాల్లో లబ్ధిదారులకు సలహాలు సూచనలు చేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోత్ రాంబాబు, రవీందర్ నాయక్, పీవీఆర్ఎన్ శాస్త్రీ, సర్పంచ్ పెద్దబోయిన జనార్దన్, గుగులోతు రమేష్ నాయక్, రావుల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ దయ్యాల లింగస్వామి, బాల్నే మాణిక్యం శ్రావణ్ రెడ్డి, ఉప సర్పంచ్ బాషిపంగు సుమలత సురేష్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్ల మల్లయ్య, ఉపాధ్యాక్షుడు బానోత్ బాలాజీ, కాలనీ పెద్దలు భిక్షం, రాములు, లాల్య కుమారస్వామి, సమ్మయ్య, సత్యం, వెంకన్న, పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్షేమ పథకాల విప్లవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్న గొప్ప సీఎం కేసీఆర్ అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పట్టణంలోని 7వ వార్డులో సోమవారం రూ.1.50 కోట్లతో నిర్మించే 30 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు తండావాసులు భారీ ఘన స్వాగతం పలికారు. క్యాంప్ కార్యాలయంలో గూడూరు, కేసముద్రం మండలాలకు సంబంధించిన వివిధ పార్టీల కార్యకర్తలు 100మంది ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసముద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు, ఇండ్ల స్థలాలు పట్టాలు, యాదవులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ లబ్ధి పొందని వారు ఎవరూ ఉన్నా రాబోయే కాలంలో వారికి తప్పకుండా ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వరాలయంలో రుద్రాభిషేకం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో పవిత్రమైన శ్రావణ మాసం రెండో సోమవారాన్ని పురస్కరించుకొని 18కిలోల పెరుగుతో రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భాష బోయిన పోశాలు, మౌటంశీను, రవీందర్, వెంకన్న, వేముల నాగరాజు, కూరపాటి రోజా, కర్ణకంటి శ్రీనివాస్, వేముల రమాదేవి, ఆలయ పూజారులు గుండేటి రజనీకుమార్, మార్త సందీప్, మార్త మోహన్, అంకం కళ్యాణ్, శివ, ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, గోనే జగదీశ్వర్, ఓరుగంటి కొమరయ్య, బోడకుంట్ల వైకుంఠం, ముచ్చర్లప్రభాకర్, బరుపాటి జోగయ్య పాల్గొన్నరు.

## ధర్మ సమాజ్ పార్టీ వెంటే పరకాల ప్రజలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** ధర్మ సమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెల్ల రమేష్ చేపట్టిన పాదయాత్ర ఎనిమిదో రోజు నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో విజయవంతంగా కొనసాగి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. గ్రామ ప్రజలను ఉద్దేశించి పూరెల్ల రమేష్ మాట్లాడుతూ ఈ గ్రామంలో ఏ మూలన చూసిన అంధకారమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు, డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరుతో రోగాల బారిన పడుతున్నారు, దళిత బంధు లేదు, మూడెకరాల భూమిని పంపిణీ చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో అక్రమంగా పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. వర్షాకాలం వాగు దగ్గర బ్రిడ్జి నిర్మాణం లేక రాకపోకలు బంద్ అయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఎమ్మెల్యే ధర్మారెడ్డికి చలనం లేకుండా ప్రజల మరణాలకు కారణమవుతున్నారని విమర్శించారు. ఈ అగ్రకుల పార్టీలను అంతం చేయడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ధర్మ సమాజ్ పార్టీ వెంటే నడుస్తామని రాజకీయ చైతన్యంతో ముందడుగు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జి చుక్క రత్నాకర్, జిల్లా రాష్ట్ర నాయకులు రాజు పూలమాల, నాయకులు గోల్కొండ రాజేష్, నరేష్, నియోజకవర్గ నాయకులు మంతెపూరి తిరుపతి, బుస్స తిరుపతి, కన్నయ్య, ప్రదీప్, సుమంత్, ప్రశాంత్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

## ఎస్బీఐ బ్యాంకు వద్ద చోరి




**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకులో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో దొంగతనం జరిగింది. బాధితురాలు సమాచారం మేరకు ఎస్బీఐ బ్యాంకులో రూ.80వేలు డ్రా చేసుకొని బయటికి వస్తుండగా బ్యాంకు గేటు దగ్గరే పోయినట్టు తెలిపారు. పరకాల పోలీసులు సీసీ ఫుటేజిలో నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి మహిళగా గుర్తించారు. బ్యాంకు ఆవరణలో దొంగతనం జరగడంతో బ్యాంకు ఖాతాదారులు భయందోలనకు గురయ్యారు. ఏదేమైనా బ్యాంకులో సెక్యూరిటీ సర్వీస్ లేకపోవడంతో బ్యాంకు పరిసరాల ప్రాంతాల్లో రక్షణ కరువైందనేది బట్టబయలవుతుంది.

## పేదల ఆరోగ్యానికి అండగా సీఎం సహాయ నిధి



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు గ్రామానికి చెందిన కొల్లూరి దయాకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని 2 లక్షల రూపాయల 50 వేల రూపాయల ఎల్ఓసీ ని మంజూరు చేయించి సోమవారం నేరుగా లబ్ధిదారుడి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ఎమ్మెల్యే అరూరి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ మధుమతి, వైస్ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ సమ్మయ్య, ఎంపీటీసీ కల్పన మధుకర్, దర్గా సొసైటీ వైస్ ఛైర్మన్ బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న, సొసైటీ డైరెక్టర్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు పరమేష్, వార్డు సభ్యులు అశోక్, బాబు,యూత్ అధ్యక్షుడు అనిల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ కె.శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 59వలన పేద ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని దాన్ని పునః పరిశీలించి పేదలకు ఉచితంగా రెగ్యులరైజేషన్, హక్కు పత్రాలు ఇవ్వాలని ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, మానసికంగా ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తును సమర్పించారు. కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన డొంకని సుగుణమ్మ వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తు సమర్పించారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి సర్వే నెంబరు 01లో గల13 గుంటల భూమిని తెలంగాణ క్రీడా ప్రాంగణమునకు దానంగా ఇచ్చానని అట్టి భూమిలో కొందరు వ్యక్తులు అభ్యంతరం తెలుపుతూ క్రీడా ప్రాంగణం పని జరగనివ్వకుండా అడ్డు తగులుతున్నారని వెంటనే పరిశీలించి క్రీడా ప్రాంగణం పని జరిగేటట్లు అనుమతి ఇవ్వగలరని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో (110)దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకు తగిన బుద్ధి చెప్పాలి

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి



**వరంగల్ వాయిస్, కురవి :** బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో పేదలకు సెంటు భూమి ఇవ్వలేని చేతకాని పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కురవి శివారులో సీపీఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెల ప్రధాన కూడలిలో ముఖ్యఅతిథిగా హాజరైన తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అరుణ పతాకాన్ని ఎగరవేసి తదనంతరం జరిగిన గుడిసె వాసుల సమావేశంలో మాట్లాడుతూ ఓట్ల జిమిక్కులతో గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ రుణాల పేరిట హడావుడి చేస్తూ, సర్వేలు నిర్వహిస్తూ దొడ్డిదారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సిఫారస్ మేరకే అతి కొద్ది మందికి మంజూరు చేయడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. పదేళ్ల పాలనలో గుర్తుకురాని సంక్షేమ పథకాలు ఓట్ల ముందర ప్రజలను దగాచేసి తమ రాజకీయ గిమ్మిక్కులతో మరొకసారి అధికారం చేపట్టడానికి అడ్డమైన మైనదారులు తొక్కే కుయుక్తులకు పాల్పడాలని ప్రజలు తమ రాజకీయ చైతన్యంతో తిప్పికొడతారని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, అప్పాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేత సాయి కుమార్ గృహప్రవేశం

### హాజరైన ప్రజాప్రతినిధులు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు తనయుడు బీఆర్ఎస్ యువనేత సాంబారి సాయికుమార్ సుజిత దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అతిరథ మహారథులు హాజరయ్యారు. రేగొండ మండల కేంద్రంలోని ఉమ్మడి వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు తనయుడు సాంబారి సాయికుమార్, కిరణ్ దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి సోమవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయని సంపత్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు , పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, చైర్మన్ రేవూరి జైపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఏడునూతల నిషిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, గోరి కొత్తపెల్లి రేగొండ మండలాల అధ్యక్షుడు మటిక సంతోష్, అంకం రాజేందర్, పలువురు ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు. సాంబారి సాయికుమార్ కుటుంబ సభ్యులందరూ కలిసి ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు.

# మానవ అక్రమ రవాణా పెద్ద నేరం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతి పెద్ద నేరమని మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. హైదరాబాద్ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ మరిపెడ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణాపైన అంగన్వాడీ టీచర్స్ కు రెండు రోజులు ట్రైనింగ్ ను సీడీపీఓ శిరీష, ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య జ్యోతి ప్రజ్వలనతో మరిపెడ మండలంలోని లచ్య తండా రైతు వేదికలో ప్రారంభించారు. ఈ ట్రైనింగ్ ను ఉద్దేశించి సీడీపీఓ శిరీష మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతి పెద్ద నేరమని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు అపహరణకు గురవుతున్నారని అన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలనీ, ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను చేయడానికి, ప్రజలను అప్రమత్తం చేయడానికి మా సహకారం ఉంటుందన్నారు. అంగన్వాడీ టీచర్ తమ పరిధి లోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమతం చేయాలన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27సంవత్సరాలుగా పద్మ శ్రీ డా.సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐసీడీఎస్, పోలీస్, జ్యూడిషల్ డిపార్ట్ మెంట్ సమన్వయంతో ఇప్పటి వరకు 28000మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారని, వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంగన్వాడీ టీచర్లకు అవగానా కల్పిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రాల ద్వారా అవగాహనా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రావ్య, అంగన్వాడీ సూపెర్ వైజర్స్ రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, పద్మ, రాణి, కవిత, శ్రీలత మండలంలోని వివిధ సెక్టార్ నుంచి అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు బీఆర్ఎస్ అండా..

## అభివృద్ధికి కేరాఫ్ తూర్పు నియోజకవర్గం
## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నిరుపేదలకు బీఆర్ ఎస్ అండగా నిలుస్తోందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నగరంలోని 32వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు డివిజన్ ప్రజలు పూలు జల్లుతూ హారతిచ్చి, బొట్టుపెట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ తూర్పు నియోజకవర్గం అన్నారు. 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో సోమవారం రూ.2.95కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న తనను ప్రజలు మరింత ఆదరించి అత్యధిక మెజారిటీతో తిరిగి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మాజీ కార్పొరేటర్ కల్పన సంజయ్ బాబు, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మండ శ్యామ్, వంగరి కోటి, వెల్ది



శివమూర్తి, ఎరుకాల మహేందర్, తరాల రాజమని, బొమ్మల అంబేద్కర్, కొండ రాజు, గౌడ సందీప్, శోభన్, భిక్షపతి, దస్తగిరి, బత్తిని సతీష్, మండల గౌరమ్మ, మాదాసి భిక్షపతి, ఎల్లన్న, నరేగే శ్రీను, కళావతి, నాగమణి, గోక సతీష్,యూత్ నాయకులు మండ సాగర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

32వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చింత వేణు, మండ శ్యామ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని యూత్ ఈగ సతీష్, రాముల గణేష్, ఎస్.కె సోహెల్, సుందరగిరి పవన్, వెన్నం రాజు, రచ్చ సందీప్, పల్లపు సంపత్, తౌటం రాజు, రమేష్, వరుకుప్పల శీను, కోట కృష్ణ, కందుల పవన్ తదితరులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 20వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ యాదగిరి బీఆర్ ఎస్ లో చేరారు. ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారికి పార్టీ కండావా కప్పి ఆహ్వానించారు.

# దొంగ అరెస్ట్

## తాళం వేసిన ఇండ్లే లక్ష్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగను సోమవారం అరెస్టు చేశారు. అతడినుంచి రూ.10 లక్షలు విలువచేసే 163 గ్రాముల బంగారు, 180 గ్రాముల వెండి అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలను క్రైం ఏసీపీ మల్లయ్య సోమవారం వెల్లడించారు. సూర్యపేట జిల్లా, హుజూర్ నగర్ మండలం, కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన సన్నిది అంజనేయులు అలియాస్ అంజి చదువుకునే రోజుల్లోనే చెడు వ్యసనాలకు అలవాటు పడి చోరీలు చేయడం ప్రారంభించినట్లు వెల్లడించారు. మిర్యాలగూడ, ఖమ్మం, హుజూర్ నగర్, గద్వాల్ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటంతో పలుమార్లు అరెస్టు చేసి జైలుకు తరలించారు. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడడంతో హనుమకొండ, కేయూ పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. నిందితుడు చోరీసొత్తును విక్రయించేందుకుగాను హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ పరిసరాల్లో తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.

# మాలభవన్‌కు స్థలం కేటాయించాలి

## మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా గత 25 సంవత్సరాలుగా మాలాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ సభలు, సమావేశాలను చెట్ల కింద, రోడ్ల పైన నిర్వహించుకోవాల్సిన దుస్థితి నెలకొందని మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్వేతా పట్నాయక్ ను కలిసి మాలభవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఆమె రెవెన్యూ అధికారులను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ సింగారం రవిప్రసాద్, జాతీయ మాలమహానాడు అయినవోలు మండల అధ్యక్షుడు అంకుస్ రవికుమార్, దర్గా వాస్తవ్యులు ఆర్టీసీ రవన్న, సురేష్, భద్రయ్య, వెంకటగిరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధిలోని 42 వ డివిజన్ రంగశాయిపేట గడిమైసమ్మ సెంటర్ నుంచి కోమటివాడ గాంధీ సెంటర్ వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులతోపాటు సాయినగర్ వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, జీడబ్ల్యూఎంసీ డీఈ రవికిరణ్, ఏఈ మోజామిల్, స్థానిక పెద్దలు దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రామమూర్తి, చిమ్మని చంద్రమౌళి, బి.సతీష్, శెంకేషి అనిల్, చంద్రమౌళి, పాకాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో సైబర్ క్రైమ్ ఏసీపీగా విజయకుమార్, ఇన్‌స్పెక్టర్ గా లక్ష్మీనాయరణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇరువురు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథను మర్యాదపూర్వకంగా కలుసి పూల మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేసే దిశగా సైబర్ క్రైమ్ విభాగం పనిచేయాలని సీపీ సూచించారు.

### ఆటోడ్రైవర్‌కు సత్కారం..

తన ఆటోలో మరిచిపోయిన బంగారు అభరణాల బ్యాగును నిజాయితీగా బాధిత మహిళకు అప్పగించిన ఆటో డ్రైవర్ నయీముద్దీన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం ఘనంగా సత్కరించి నగదు రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మామునూర్ హెచ్ ఆర్ ఎస్ గార్డెన్ లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై బీసీ కుల వృత్తుల ప్రోత్సాహక పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. వంద శాతం సబ్సిడీ కలిగిన ఈ పథకంలో అర్హత కలిగిన 150 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్ష రూపాయల గ్రాంట్ రూపంలో రూ.1.50 కోట్ల విలువ గల చెక్కును అందజేశారు. అదేవిధంగా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యలో 11మంది ముస్లిం మైనారిటీలకు రూ.11 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప లత, మైనారిటీ వెల్ఫేర్ అధికారి హరికృష్ణ, డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్,



ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, లబ్దిదారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి

## దళిత జర్నలిస్టుల ఐక్య వేదిక కన్వీనర్ కంకణాల సంతోష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న దళిత జర్నలిస్టులకు కూడా వర్తింపజేయాలని దళిత జర్నలిస్టుల ఐక్య వేదిక కన్వీనర్ కంకణాల సంతోష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వేతనాలు లేకుండా కేవలం నామ మాత్రం లైన్ ఎకౌంట్ మీద ఆధార పడి పనిచేయడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళత బంధు పథకం ద్వారా జర్నలిస్టుల ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఎన్నికల ప్రకటన వెలవడక ముందే అన్ని నియోజక వర్గాల పరిధిలో పని చేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ద్వారా అబ్ది చేకూర్చాలని కంకణాల సంతోష్ విజ్ఞప్తి చేశారు.



# మూడు సినిమాల ముచ్చట.. ముగిసిందా?








గతవారం మూడు సినిమాలు విడుదలయ్యాయి అందులో దర్శకుడు ప్రవీణ్ సత్తారు , వరుణ్ తేజ్ కాంబినేషన్ లో వచ్చిన 'గాండీవధారి అర్జున' కూడా వుంది. అలాగే కార్తీక్ గుమ్మకొండ , నేహా శెట్టి జంటగా నటించిన 'బెదురులంక 2012' విడుదలైంది, వీటితో పాటు మలయాళం స్టార్ దుల్కర్ సల్మాన్ నటించిన 'కింగ్ అఫ్ కొత్త' ఐతినిణక్షౌఐనీబిరజీకూడా విడుదలైంది. ఇంకా మరికొన్ని చిన్న సినిమాలు కూడా విడుదలయ్యాయి. ఇందులో చెప్పకోవలసిన సినిమాగా వరుణ్ తేజ్ సినిమా వుంది. ఎందుకంటే విడుదలకి ముందు ఈ సినిమా చాలా స్టైలిష్ యాక్షన్ సినిమాగా, అలాగే వరుణ్ తేజ్ కి ఒక మంచి బ్రేక్ కావాలి, అది ఈ సినిమాతో తీరుతుంది అని అన్నారు ఈ సినిమా విడుదలకి ముందు ప్రచార చిత్రాల్లో. ఇక దర్శకుడు ప్రవీణ్ సత్తారు కూడా ఇంతకు ముందు నాగార్జున తో 'ది ఘోస్ట్' అనే ఒక డిజాస్టర్ సినిమా తీసి, అది నాగార్జున కెరీర్ లో వరస్ట్ సినిమా గా చేయగలిగాడు. మరి ప్రవీణ్ 'ది ఘోస్ట్' తరువాత చేసిన సినిమా ఈ 'గాండీవధారి అర్జున'. ఇందులో సాక్షి వైద్య కథానాయకురాలిగా వరుణ్ తేజ్ పక్కన నటించింది. ఇక ఈ సినిమా కూడా 'ది ఘోస్ట్' సినిమాలనే ఇంకో పెద్ద డిజాస్టర్ అయింది. వీకెండ్ కలెక్షన్స్ చూస్తే 'బెదురులంక 2012' సినిమా పరవాలేదు అనిపించింది. అలాగే దుల్కర్ సల్మాన్ నటించిన 'కింగ్ అఫ్ కొత్త' కూడా బాక్స్ ఆఫీస్ ముందు నిలబడలేకపోయింది. ఆ సినిమా నేరేషన్ చాలా స్లోగా ఉండటమే అందుకు కారణం. అది కూడా ఒక అవుట్ డేటెడ్ కథని తీసుకొని ఎదో చెప్పాలనుకొని, ఇంకేదో తెర మీద చూపించినట్టుగా కనపడుతోంది అని ప్రేక్షకులు సినిమా చూసి కామెంట్స్ చేస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ కపూర్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీకపూర్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నది. సోమవారం ఉదయం తిరుమల చేరుకున్న జాన్వీ.. వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసింది. అనంతరం ఆలయ పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నటి శ్రీదేవికి తిరుమలతో ప్రత్యేక అనుబంధం ఉందన్న విషయం తెలిసిందే. ఇక తన తల్లిలానే జాన్వీకపూర్‌కి కూడా తిరుమల అంటే ఎంతో ఇష్టం. అందుకే ప్రతి ఏడాది ఆమె తిరుమల దర్శనానికి వస్తారు. ఇకపోతే ఆమె దేవర సినిమాలో ఎన్టీఆర్ సరసన నటిస్తున్నారు.

## పరిపూర్ణమైన సినిమా ..



రామ్ - బోయపాటి శ్రీను కాంబోలో రూపుదిద్దుకొంటున్న చిత్రం 'స్కంద'. శ్రీలీల కథానాయిక. శ్రీనివాస చిట్టూరి నిర్మాత. సెప్టెంబరు 15న విడుదల అవుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ థండర్ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరించారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ ఓ పాత్ర ఇస్తే దానికి వంద శాతం న్యాయం చేయడానికి నిరంతరం తపన పడే హీరో రామ్. తన విశ్వరూపం థియేటర్లలో చూడండి. 'స్కంద' పరిపూర్ణమైన సినిమా. అన్నిరకాల భావోద్వేగాలూ ఉంటాయి. గుండెల మీద చేయి వేసుకొని చూడండి. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంద'న్నారు. రామ్ మాట్లాడుతూ 'ఐదేళ్ల క్రితమే మా కాంబో సెట్ కావాల్సింది. ఇన్నాళ్లకు కుదిరింది. బోయపాటి మొండిగా మాతో పనిచేయించుకొంటూ వెళ్లారు. ట్రైలర్‌లో చూసిన లుక్‌లోకి మారడానికి ఏడు గంటలు పట్టింది. తమన్ చాలా మంచి సంగీతాన్ని అందించారు. శ్రీలీలకు గొప్ప భవిష్యత్తు ఉందన్నారు. చాలామంది గొప్ప నటీనటులతో కలిసి పనిచే సే అవకాశం ఈ సినిమాతో నాకు దక్కిందన్నారు శ్రీలీల.

## తమ్ముడుగా నితిన్




నితిన్ కథానాయకుడిగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఓ చిత్రానికి శ్రీకారం చుట్టింది. దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ చిత్రానికి 'తమ్ముడు' అనే టైటిల్ ఖరారు చేశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి ప్రసాద్ క్లాప్ ఇచ్చారు. అనిల్ రావిపూడి స్విచ్చాన్ చేశారు. వంశీ పైడిపల్లి గౌరవ దర్శకత్వం వహించారు. 'వేణు శ్రీరామ్ మా సంస్థలో 'ఎంసీఏ', 'వకీల్ సాబ్'లాంటి సూపర్ హిట్లు అందించాడు. నితిన్‌తో చేసిన 'దిల్' ఎప్పటికీ మర్చిపోలేం. ఈ కాంబోలో ఓ సినిమా రావడం సంతోషంగా ఉంది. సెప్టెంబరు 1 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలెడతామని నిర్మాతలు తెలిపారు. ఛాయాగ్రహణం: సేతు.

# ఘనంగా పల్లకి సేవ

## వేయి స్తంభాల గుడిలో అన్నపూజ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రావణ సోమవారం సందర్భంగా వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రుద్రేశ్వర స్వామివారికి శాస్త్రోక్తంగా శోభాయ మానంగా అన్న పూజ నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ మాసం పార్వతీ పరమేశ్వరులకు, మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన మాసమని భక్తులు తమ యధాశక్తి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి దైవానుగ్రహం పొందాలని వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ సూచించారు. వీరశైవ లింగాయత్ లు తమ సంఘం ద్వారా ప్రతి సంవత్సరం బసవేశ్వర జయంతి ఉత్సవంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి గుండవరం విధు మౌళి మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా శ్రావణమాసాన్ని చాలా పవిత్రంగా భావిస్తారని ఆ ఉద్దేశంతోనే తమ సంఘం ద్వారా లింగాయత్ ల సహకారంతో సోమవారం స్వామివారికి అన్న పూజ, శైవ సంప్రదాయ రీతిలో దేవాలయం చుట్టూ స్వామివారి ఉత్సవమూర్తులతో పల్లకి సేవ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వందలాది భక్తులకు దద్దోజనం ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. దద్దోజనం ప్రసాద వితరణను గంగు ఉపేంద్ర శర్మ, సంఘం గౌరవ అధ్యక్షుడు పట్నం శెట్టి ఈశ్వరయ్య, అధ్యక్షుడు నానం రాజయ్య, ప్రధాన కార్యదర్శి విధుమౌళి, కోశాధికారి సురేష్ బాబు, గౌరవ సలహాదారు పట్నం శెట్టి గౌరీ శంకర్ నిర్మల దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పి.సమ్మయ్య, సర్వేశ్వరరావు, ఉప్పు భాస్కర్, సాయం సాంబయ్య, రామ్ శెట్టి రమేష్, మఠం రాజేష్, కొగిలి వాయి మఠం సురేష్, బెలిగిని మఠం బసవయ్య, జ్ఞానేశ్వర్, బాణాల శ్రీ గౌరీ, ఉష, శోభ, రజిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ముఖచిత్రంతో రూ.100 నాణెం

## స్వీట్లు పంచిన టీడీపీ నేత రవీందర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** టీడీపీ వ్యవస్థాపకుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ బిరుదాంకితుడు నందమూరి తారక రామారావు ముఖ చిత్రంతో ఈనెల 28 రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రూ.100 నాణెం ఆవిష్కరించనున్న నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కు ఈ నాటికి సార్థకత లభించిందన్నారు. ద్రౌపది ముర్ముకి ధన్యవాదములు తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శిర బోయిన రాజు, కాంద్రాతి రాజు, కాసుల సురేష్, అచ్చా లక్ష్మీనారాయణ, కత్తి చందర్, వాల్పదాసు రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఛీఛీ.. ఇవేం రోడ్లు

## బీజేపీ నాయకుడు మేకల శ్రవణ్‌యాదవ్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజిపేట్ చౌరస్తా నుంచి వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును కలిపే ప్రధాన రహదారి సోమిడి శివారు ప్రాంతంలో అధ్వాహ్నంగా మారింది. గత నెల కురిసిన భారీ వర్షాలకు రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణం నరకంగా మారుతోంది. రాత్రిపూటే కాదు పగటి పూట కూడా ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అయితే సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని బీజేపీ నాయుకులు మేకల శ్రావణ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారి ధ్వంసం కావడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల భారినపడి తీవ్రంగా గాయపడిన ఘటనలున్నాయని వెల్లడించారు. వెంటనే మరమ్మతులు చేయాలంటూ సంబంధిత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందని విమర్శించారు. ఈ రహదారి మీదిగా అనేక విద్య సంస్థల బస్సులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలు రాక పోకలు సాగిస్తున్నాయని, రాత్రి వేళ ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉన్న కారణంగా అధికారాలు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చెయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కాయిత రాజ్ కుమార్ యాదవ్, మూల కరుణాకర్ రెడ్డి, కంది నవీన్, మేకల కుమార స్వామి, జక్కుల రమేష్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# సీపీఐ నాయకుడు నాగేశ్వరరావు మృతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ సీనియర్ నాయకుడు మద్దుకూరి నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంపై సీపీఐ రాష్ట్ర నాయకుడు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాగేశ్వరరావు చిన్నప్పుడే కమ్యూనిస్టు భావాలవైపు ఆకర్షితుడై సీపీఐలో చేరి ఆనాడు వరంగల్ జిల్లా ఏటూరునాగారం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కామ్రేడ్స్ పరుచూరి సుబ్బారావు, నారా నరసింహారావులతో కలిసి విశేష కృషి చేశారని కొనియాడారు. మంగపేట మండలంలోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ కార్మికుల యూనియన్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, సీపీఐ ఏటూరు నాగారం మండల కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా సమితి సభ్యుడిగా సుదీర్ఘకాలంగా పనిచేసి రైతు కూలీలకు ఎనలేని సేవలందించారు. చివరి శ్వాస వదిలే వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఆదర్శ కమ్యూనిస్టుగా జీవితాన్ని కొనసాగించాడని వెంకట్రాములు జోహార్లు అర్పించారు. నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసం పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు.

# గజ్జెల సుమన్‌కు జాతీయ సేవా రత్న అవార్డు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గుంటూరు నగరంలోని ఆంధ్రా క్రైస్తవ కళాశాలలో అఖిల భారత ఎన్జీఓ సంస్థ, కేబీఆర్ ఫౌండేషన్ల చైర్మన్ కొడవటిగంటి బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్, మోటివేటర్ గజ్జెల సుమన్ కు జాతీయ సేవా రత్న అవార్డును అందించారు. సుమన్ ప్రభుత్వం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందికి రక్తదానం మీద అవగాహన కల్పించారని కొనియాడారు. అదేవిధంగా కేబీఆర్ ఫౌండేషన్ అనాథాశ్రమంతో పాటు అనేక అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించారన్నారు. కరోనాకాలంలో ఫుట్ పాత్ మీద, రోడ్లపై ఉన్న అనాథలకు, వృద్ధులకు అన్నదానం ప్యాకెట్లు పంచడం జరిగిందని, ఎంతోమంది పేదవారికి నిత్యావసర సరుకులు దాతల సహకారంతో అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గజ్జెల సుమన్ కు ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ఉత్తమ గవర్నర్‌గా భూపతి శంకర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ లో హనుమకొండ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ న్యాయవాది భూపతి శంకర్ ని జిల్లా ఉత్తమ గవర్నర్ గా ఎంపిక చేశారు. ఈ మేరకు మైసూర్ లో జరిగిన సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ మీటింగ్ లో ఎస్ ఎంసీ చైర్మన్ పి.వెంకట్రావు, ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వీఎం రావు చేతుల మీదుగా ఉత్తమ గవర్నర్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపతి శంకర్ మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్న అలయన్స్ క్లబ్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పేదవారికి సహాయ సహకారాలు అందించడానికి తాను ఎప్పుడు ముందుంటానన్నారు. వరంగల్ పీడీజీ ప్రస్తుత ఎస్ ఎంసీ జాయింట్ సెక్రెటరీ కుసుమ లింగమూర్తి వరంగల్ లో అలయన్స్ భవన నిర్మాణానికి 120 గజాల స్థలాన్ని దానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన అలయన్స్ లీడర్స్ కు శంకర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసీ జాయింట్ సెక్రెటరీ కుసుమ లింగమూర్తి, ఎస్ ఎంసీ పీఆర్ఓ మోర అంజన్న, వరంగల్ పీడీసీ శ్రీరంగు ఆదినారాయణ పాల్గొన్నారు.

# ‘అత్త’ మీద కోపంతో..

## మానుకోట ఎస్పీగా చంద్రమోహన్

## శరత్ చంద్ర బదిలీకి రాజకీయ ఒత్తిడే కారణం

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్, డోర్నకల్ :** మహబూబాబాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్ ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీకి బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన చంద్రమోహన్ 2012 గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డీఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డీఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మినిస్ట్రేషన్ గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబాదులోని డీజీజీ కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్ లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహబూబాబాద్ ఎస్పీగా చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

### ‘అత్త’మీద కోపం దుత్తమీదా..

మానుకోట ఎస్పీ బదిలీకి రాజకీయ కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్పీ శరత్ చంద్ర పవార్ అత్త ఖానాపురం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇటివలే బీఆర్ఎస్ టికెట్ ఆశించగా ఆవిడకు ప్రభుత్వం నుంచి మొండి చేయి లభించింది. ఖానాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్ స్థానంలో జాన్సన్ నాయక్ కు టిక్కెట్ దక్కింది. అయితే జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన జాన్సన్ నాయక్ కు మంత్రి కేటీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో ఖానాపూర్ టిక్కెట్ లభించినట్టు చెబుతున్నారు. మొదటి జాబితాలో రేఖా నాయక్ పేరు లేకపోవడంతో ఆమె అసంతృప్తికి గురయ్యారు. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కకపోవడంతో బీఆర్ ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలిచేందుకు రేఖానాయక్ సిద్ధపడుతున్నారు. అయితే ఈ దఫా ఆమె ఖానాపురం నుంచి కాకుండా అసిఫాబాద్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. దీంతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ అత్త రేఖానాయక్ పై ఉన్న కోపంతోనే బదిలీ జరిగిందన్న ప్రచారం సాగుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com